
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమ గోదావరి
జిల్లా వార్తలు
5
శనివారం 27 జనవరి 2024







భీమవరం పరేడ్ గ్రౌండ్స్‌లో పోలీసుల గౌరవ వందనం, పాలకొల్లు భారతీయ విద్యాభవన్స్ విద్యార్థుల కోయ డ్యాన్స్





సమష్టి కృషితో సంక్షేమం

గణతంత్ర దినోత్సవంలో కలెక్టర్ ప్రశాంతి



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ రవిప్రకాశ్, జేసీ తదితరులు

భీమవరం/భీమవరం టౌన్, జనవరి 26 : జిల్లాలో సమష్టి కృషితో సంతృప్తికర స్థాయిలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. భీమవరం కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్స్‌లో 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ఆమె ఆవిష్కరించి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పరేడ్ కమాండర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు, సివిల్‌మెన్, ట్రాఫిక్ కాంటింజెంట్, ఎస్‌టీఎఫ్ కాంటింజెంట్, విమెన్ కాంటింజెంట్, హోం గార్డ్స్ దళాలు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశం 1950 జనవరి 26న ప్రజాస్వామ్యం గణతంత్ర రాజ్యాంగ ఆవిర్భవించడం వల్లే భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాలను పూర్తిస్థాయిలో ఒక హక్కుగా పొందామన్నారు. జిల్లాలో వ్యవసాయ అనుబంధరంగాల్లో ఆర్‌బీకేల ద్వారా 1.24 లక్షల రైతులకు రూ75.38 కోట్ల పెట్టుబడి సాయం అందించామన్నారు. పశుసంవర్ధక రక్షణకు సంబంధించి 379 ఆర్‌బీకేలలో 176 పశు వైద్య సహాయకులను నియమించిగా సుమారు 11లక్షల92వేల పశువులకు చికిత్స అందించారన్నారు. జిల్లాలో మత్స్యశాఖ అత్యంత ప్రధానమైన ఆర్థిక వనరుగా ఉన్న మత్స్య రంగం అభివృద్ధికి, సక్షేమానికి కృషి జరుగుతుందన్నారు. విద్యారంగంలో అనేక విద్యా సంస్కరణలు జరిగాయన్నారు. 'మనబడి నాడు నేడు' ద్వారా జిల్లాలో 727 పాఠశాలలను ఎంపిక చేసి రూ.214 కోట్లతో మౌలిక వసతులు పూర్తి చేశామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లాలో రెండు ఏరియా ఆసుపత్రులు, 512 ఆరోగ్య ఉప కేంద్రాలు, 34 పీహెచ్‌సీలు, 398 వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్, 137 వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ క్లినిక్స్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు, గృహ నిర్మాణ శాఖ ద్వారా జిల్లాలో 72వేల మంది అర్హులైన లబ్ధిదారుల కోసం రూ.544 కోట్లు ఖర్చు చేసి అర్హులైన పేదలందరికీ సొంత ఇంటి కలను సాకారం చేశామన్నారు. మరో 20,784 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల పట్టాలను అందజేశామన్నారు. 2023-24 ఖరీఫ్ పంట కాలంలో ధాన్యం సేకరణలో భాగంగా 66,863 రైతుల వద్ద నుంచి 4లక్షల16 వేల 16 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేశామన్నారు. జిల్లా ఎస్పీ యు.రవిప్రకాశ్, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్, జేసీ ఎస్. రామ్‌సుందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారా య ణరెడ్డి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, సెబ్ అడిషనల్ ఎస్పీ ఏటీవీ రవికుమార్, భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, నరసాపురం ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్, ఫారెస్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.యోగేంద్రబాబు, అధికారులు పాల్గొన్నారు.

- జిల్లాలోని వ్యవసాయ అనుబంధరంగాల్లో 1.24 లక్షల రైతులకు రూ75.38 కోట్ల పెట్టుబడి సాయం
- 'మనబడి నాడు నేడు'తో 727 స్కూళ్లలో రూ.214 కోట్లతో వసతులు
- 4,16,016 మెట్రిక్ టన్నుల ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేశాం

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

భీమవరంటౌన్ : రిపబ్లిక్ డే వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తిని, జాతీయ భావాన్ని పెంపొందించేలా ఆకర్షించాయి. భారతీయ విద్యాభవన్ పాఠశాల పాలకొల్లు, బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తణుకు, తిరుమల విద్యా సంస్థ భీమవరం, ఆదిత్య విద్యాసంస్థ భీమవరం, ఏపీ ఆర్ఎస్‌డబ్ల్యూఎస్ ఎల్బీచర్ల పాఠశాల, నరసాపురం. పీఎస్ఎం బాలికల ఉన్నత పాఠశాల భీమవరం, ఝాన్సీ లక్ష్మీబాయి మునిసిపల్ ఉన్నత పాఠశాల భీమవరం నుంచి విద్యార్థులు తమ దేశభక్తిని చాటుతూ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో అలరించారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల తణుకు విద్యార్థులు ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల ద్వితీయ బహుమతి, ఆదిత్య పాఠశాల భీమవరం తృతీయ బహుమతిని అందుకున్నారు. కవాతు ప్రదర్శనలో ఆరుగొలను విద్యార్థులు, ఆరుగొలను గురుకుల పాఠశాల విద్యార్థులు స్కాట్లాండ్ బ్యాగ్ పైప్ బ్యాండ్, ఐసీడీఎస్ పాఠశాల భీమవరం విద్యార్థులు ప్రత్యేక అవార్డులను అందుకున్నారు.



త్యాగధనులను స్మరించుకోవాలి : జేసీ

భీమవరం : దేశం కోసం ప్రాణాలర్పించిన ఎందరో త్యాగధనులను స్మరించుకుని, వారిని ఆదర్శంగా తీసుకుని విధి నిర్వహణలో ముందుకు సాగాలని జాయింట్ కలెక్టరు ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టరు కార్యాలయంలో 75వ గణతంత్ర వేడుకల సందర్భంగా జాతీ య జెండాను ఆయన ఆవిష్కరించారు. మహాత్మా గాంధీజీ, డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.



జాతీయ జెండాతో అగ్నిమాపక సిబ్బంది

న్యాయవ్యవస్థను పటిష్టం చేద్దాం

భీమవరం క్రైం : కుల మత భాష అనే తేడా లేకుండా జాతీయ భావంతో అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితే న్యాయ వ్యవస్థను మరింత పటిష్టం చేయవచ్చని భీమవరం మూడో అదనపు జిల్లా న్యాయాధికారి సత్యాదేవి అన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ గీతాలాపన అనంతరం జాతీయ పతాకావిష్కరణ చేశారు.



కోర్టు ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తున్న న్యాయాధికారి సత్యాదేవి

360 మందికి ప్రశంసా పత్రాలు





భీమవరం : జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో మెరుగైన పనితీరు, ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలకు చెందిన 360 మందికి రిపబ్లిక్‌డే సందర్భంగా శుక్రవారం భీమవరం కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ప్రశంసాపత్రాలను అందజేశారు. వీరిలో 18 మంది జిల్లా అధికారులు ఉన్నారు. భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, నరసాపురం ఆర్డీవో అచ్యుత్ అంబరేశ్, భీమవరం డీఎస్పీ బి.శ్రీనాథ్, ట్రైనీ కలెక్టర్ సంగీత్ మాధుర్, సివిల్ సప్లై డీఎం టి.శివరాంప్రసాద్, డీపీవో జీవీ మల్లికార్జున్ రావు, డ్వామా పీడీ ఎస్‌టీవీ రాజేశ్వరరావు, డీఎల్‌డీవో కేసీహెచ్ అప్పారావు, డీఈవో ఆర్.వెంకటరమణ, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎ.దుర్గేశ్, జిల్లావ్యవసాయ అధికారి జడ్ వెంకటేశ్వరరావు, డీఎంహెచ్‌వో డి.మహేశ్వరరావు, ఎన్నికల స్పెషల్ సూపరింటెండెంట్ వై.దుర్గాకిషోర్, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, జిల్లా గణాంక శాఖ అధికారి ఎ.గణేష్, కలెక్టరేట్ ఏవో వైకేపీ అప్పారావు, తణుకు మునిసిపల్ కమిషనర్ వెంకటరమణ, గృహ నిర్మాణ శాఖ ఈఈ పిచ్చయ్య ఉన్నారు.

ఆకట్టుకున్న ప్రత్యేక స్టాల్స్

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, అగ్నిమాపక శాఖ, జిల్లా పరిశ్రమల కేంద్రం, మహిళాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, మత్స్యశాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా షెడ్యూల్ కులాలు వెనుకబడిన తరగతుల సేవా సంస్థ, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, లీడ్ బ్యాంక్ సంస్థ, ప్రథమ చికిత్స కేంద్రం మొత్తం 12 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఆకట్టుకున్న ఈ స్టాల్స్‌ను కలెక్టర్ తిలకించి ఆయా శాఖల అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.



మత్స్యశాఖ స్టాల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్







ఆరుగొలను గురుకుల పాఠశాల విద్యార్థుల బ్యాండ్, వాయిద్యాలతో ప్రదర్శన, పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాలతో విద్యార్థుల సందడి, విద్యార్థుల విన్యాసం



ఆలయం వెలుపల బైఠాయించిన పూజారులు

నోటీసు రగడ

- కోవెల గుడిలో ట్రస్టీ, ఆలయ పండితుల మధ్య నోటీసు వివాదం
- ఆలయం బయట పూజారుల బైఠాయింపు

నరసాపురం, జనవరి 26 : నరసాపురం పట్టణంలో ప్రసిద్ధి చెందిన ఆదికేశవ ఎంబర్‌మన్నార్ (కోవెల గుడి) ఆలయ ట్రస్టీ, ఆలయ పండితులు మధ్య శుక్రవారం రాత్రి నోటీసు రగడ నెలకొంది. ఆలయ ప్రధాన పూజారి విధులు సక్రమంగా నిర్వహించడం లేదని, ఆలయ నిర్వహణలో ఆలసత్వంగా వ్యవహరిస్తున్నారంటూ ట్రస్టీ ఆదిబాబు శుక్రవారం నోటీసు జారీ చేశారు. దీనిపై ఆలయ పూజారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గుడి బయట బైఠాయించి నిరసన తెలిపారు. గతంలో ఎన్నడూ ఇటువంటి ఘటనలు జరగలేదని నోటీసు ఉపసంహరించు కోవాలంటూ ఆందోళనకు దిగారు. నింబంధనల ప్రకారం తమకు నోటీసు ఇచ్చే అధికారం ఆలయ ఈవోకు మాత్రమే ఉందన్నారు. ట్రస్టీ కుటుంబ సభ్యులు జోక్యం చేసుకోవడం సరికాదన్నారు. చివరికి ఆలయ పెద్దలు జోక్యం చేసుకుని ఇరువురిని రాజీ చేసే ప్రయత్నం చేస్తున్నారు.

సేవామార్గంతోనే తృప్తి



కేంద్ర మాజీ మంత్రి కావూరు సాంబశివరావు

7

వివాదాలు.. విభేదాలు!

ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ప్రధాన పక్షాలన్నింటి లోనూ తలనొప్పులు ముదురుతున్నాయి. దీర్ఘకాలికంగా ఉన్న సున్నిత సమస్యలు ఇప్పుడు వివాదాలై నిలుస్తున్నాయి. జనసేన-టీడీపీ పొత్తు దరిమిలా అనేక నియోజకవర్గాల్లో సీట్లు కేటాయింపు సస్పెన్స్. అధికార వైసీపీలోను అంతర్గతంగా ఇంకా అసంతృప్తి, ఆవేశాలు. ఉమ్మడి జిల్లాలో సగానికి సగం నియోజకవర్గాల్లో ఏదొక వివాదం.. ఇంకో విభేదం తలెత్తుతూనే ఉంది.

- అన్ని పార్టీల్లోను ఇదే తలనొప్పి
- సిట్టింగ్‌లు, ఆశావహులు, కేడర్ మధ్య పొగ పెట్టే యోచన
- సోషల్ మీడియానే దీనికి ప్రధాన వేదిక
- సర్వేలు, తాజా ప్రకటన అంటూ రోజుకో రచ్చ
- పాత కథలకు రంగేసి మళ్లీ తెరముందుకు..
- కొన్ని చోట్ల నేతల మధ్య పొలిటికల్ వార్

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

సీటు దక్కించుకోవడానికి ఒకరికి మించి ఒకరు తమ ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రత్యేకించి అంతా తామై పని చేస్తున్న అధినాయకత్వాలు ఎటూ తేల్చకపోవడం దీనికంటే మించి కొన్ని నియోజక వర్గాల్లో మార్పు, చేర్పు అంటూ సంకేతాలు ఇవ్వడంతో వివాదాలు, విభేదాలు ముదురుతూనే ఉన్నాయి. ఒకే స్థానంపై పలువురు గురి పెట్టినప్పుడు చెలరేగే వివాదాలకు సోషల్ మీడియాలో అగ్గి రాజేస్తున్నారు. హోం మంత్రి తానేటి వనితను కొవ్వూరు నుంచి గోపాలపురం నియోజక వర్గానికి బదిలీ చేశారు. అయినా కొవ్వూరు వైసీపీలో అసంతృప్తి సెగ తగ్గలేదు. ఈ పరిస్థితి నుంచి బయట పడేందుకు సమన్వయకర్తలు జోక్యం చేసుకుంటున్నా ఫలితం శూన్యం. చింతలపూడి నియోజకవర్గం సిట్టింగ్ ఎమ్మెల్యే ఎలీజాను మార్చిన తర్వాత కూడా అక్కడ ఎలీజా ప్రభావం కనిపిస్తూనే ఉంది. ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే ఎలీజా మధ్య ఉన్న వివాదంతో వీరిద్దరి సిట్టింగ్ స్థానాలు చెదిరి పోయాయి. వీరి స్థానంలో కొత్త ఇన్‌చార్జ్‌లు వచ్చారు. నూజివీడులో సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రతాప అప్పారావు చివరి వరకు తన తనయుడికి రాజకీయ పట్టాభిషేకం టికెట్ వచ్చిన వెంటనే చేయాలనుకున్నారు. కాని వైసీపీ అధినాయకత్వం ఈ ప్రతిపాదనను తోసిపుచ్చడంతో లోలోన అసంతృప్తితో ఉంటున్నారనే ప్రచారం సాగుతోంది. ఏలూరులోను సిట్టింగ్ ఎమ్మెల్యే ఆళ్ళ నానికి ధీటుగా మేయర్ నూర్జహాన్ భర్త పెదబాబు రంగంలోకి దిగుతారన్న ప్రచారం ఈ రెండు వర్గాల మధ్య అంతర్గత దూరం పెంచింది. సీట్లు ఖరారు దగ్గర పడినందున ఇక తిరుగులేదని నాని వర్గం ఒక నిర్ణయానికి వచ్చేసింది. తాడేపల్లిగూడెంలో కొట్టు సత్యనారాయణ పట్ల తొలుత అధినాయకత్వం ఊగిసలాడినా విధాన ప్రకటన ఇంకా చేయాల్సి ఉంది.

పొత్తు.. లోలోపల ఇంకో ఎత్తు..

తెలుగుదేశం-జనసేన ఎన్నికల పొత్తుకు దిగాయి. ఏఏ స్థానాల్లో పోటీ చేస్తారో బహిర్గతం చేయాల్సి ఉంది. కాని ఈలోపే కొన్ని నియోజక వర్గాల్లో అంతర్గత వివాదాలెన్నో నెలకొన్నాయి. ఉండి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే రామరాజు టికెట్ తనకేనని ఖాయమని ఇప్పటికే ధీమాగా ఉండగా, ఇంకోవైపు మాజీ ఎమ్మెల్యే శివరామరాజు వర్గం ఈ స్థాయిలోనే ధైర్యంగా ఉంది. తెలుగుదేశం నాయకత్వం దీనిపై స్పష్టతకు రాలేదు. శివరామరాజుకు టికెట్ ఇస్తారా లేదా పార్టీ సేవలకు వీలుగా ఇంకో రకంగా ఉపయోగించుకోబోతున్నారా అనేది తేలకపోవడంతో వీరిద్దరి కేడర్ మధ్య అగాధం నెలకొంది. నరసాపురం లోను ఈ తరహా పరిస్థితే. చాన్నాళ్ల నుంచి రామరాజు, బండారు మాధవ నాయుడు వర్గాల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతూనే ఉంది. నియోజక వర్గంలో ప్రజల పక్షాన ఆందోళనలు విడివిడిగా నిర్వహిస్తూనే ఉన్నారు. చింతలపూడి నియోజకవర్గంలోను అభ్యర్థి ఎవరనేది బహిరంగంగా తేల్చలేదు. ఇక్కడ టికెట్ తనకే ఖాయమని అనిల్ బొమ్మాజీ, ఇంకోవైపు రోషన్‌కుమార్ ప్రచారం చేస్తుండడంతో కేడర్ సస్పెన్స్‌లో మునిగి తేలుతోంది. గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును కొవ్వూరు నుంచి బరిలోకి దింపబోతున్నారని ప్రచారం సాగుతోంది. ఇదే సీటుపై మాజీ మంత్రి పీతల సుజాత ఆశలు పెంచుకున్నారు. దెందులూరు నియోజకవర్గంలో చింతమనేనికి వ్యతిరేకంగా కొందరు ఎదురు తిరిగారు. పర్యావసానంగా ఇంకొందరిపై క్రమశిక్షణకు పార్టీ సిఫార్సు చేసింది. ఇక్కడ అనవసర రాద్ధాంతానికి ఇంకొందరు ప్రయత్నిస్తున్నారు.



సోషల్‌గా వివాదాలు..

పార్టీల మధ్య, నేతల మధ్య పొగ రాజేసేందుకు సోషల్ మీడియా ఇప్పుడు వేదికగా మారింది. ఎప్పుడో ఏళ్ల కాలం నాటి పోస్టులను తిరిగి తాజాగా తెరముందుకు తేవడం కేడర్‌లో కొంత గందరగోళం సృష్టించడం రివాజుగా మారింది. చాన్నాళ్ల క్రితం పార్టీలు కొన్ని ఆయా నియోజకవర్గాల కన్వీనర్లను పిలిచి మీరు నియోజకవర్గంలో ఏ గ్రేడ్‌లో ఉన్నారో వివరించి చెప్పాయి. అప్పుడెప్పుడో సాగిన ఈ భేటీల సారాంశాన్ని ఈ మధ్యన కొత్తగా జరిగినట్టు సోషల్ మీడియాలో వెలుగు చూడడం తీవ్ర గందరగోళాన్ని రేపుతున్నాయి. ప్రత్యేకించి కావాలనే కొందరు వివాదాలు, రాద్ధాంతాలకు ఉసిగొల్పుతున్నారు. వ్యక్తుల మాటలు, నేతల విమర్శలను వక్రీకరించడానికి వెనుకాడడంలేదు. ప్రత్యేకించి ఈ మధ్య కాలంలో తెలుగుదేశం, జనసేన మధ్య పొత్తులో భాగంగా ఈ పార్టీ ఇన్ని స్థానాల్లో... ఆ పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేయబోతుందంటూ తెగ ఊదరగొట్టేసి కేడర్ మధ్య అగ్గిరాజేశారు. కొన్ని నియోజకవర్గాల్లో ఒకరిద్దరు సీటు కోసం పోటీపడుతుండగా వీరిలో ఒకరికి లైన్ క్లియర్ అయినట్టు సోషల్ మీడియా వేదికగా వస్తున్న సమాచారం కాస్తా మరింత విభేదాలకు దారితీస్తూనే ఉంది. రానున్న రోజుల్లో ఈ వివాదాలు, విభేదాలు మరింత రసకందాయంగా మారబోతున్నాయి.

ఫిబ్రవరి మొదటి వారంలో టీడీపీలోకి పార్థసారథి

(ఏలూరు-ఆంధ్రజ్యోతి)

సీఎం జగన్‌పై విశ్వసనీయత లేని కారణంగా ఒక్కో నాయకుడూ వరుసగా వైసీపీని వీడుతున్నారు. అదే క్రమంలో మరో మాజీ మంత్రి, కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి ఆ పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. మూడు రోజుల క్రితమే కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్‌ను వెంటబెట్టుకుని ఆయన చంద్రబాబును హైదరాబాద్‌లో కలిశారు. తాజాగా ఏలూరు జిల్లాలోని ఓ నియోజకవర్గం నుంచి ఆయనకు అవకాశం దాదాపుగా ఖరారైనట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఫిబ్రవరి మొదటివారంలో ఆయన ఆ పార్టీ తీర్థం పుచ్చుకోబోతుండగా, అంతకు మునుపే ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారన్న విషయంపైనా స్పష్టత వస్తుందని టీడీపీ వర్గాల ద్వారా తెలుస్తోంది. పెనమలూరు నుంచి అవకాశం లేకపోతే తాను నూజివీడు నుంచి పోటీ చేసేం దుకు ఆసక్తిగా ఉన్నట్టు టీడీపీ దృష్టికి ఆయన తీసుకెళ్లారని జిల్లాలో చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. కాగా అప్పటి నుంచి సారథి టీడీపీలో అప్పుడో, ఇప్పుడో చేరతారన్న వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. ఆయనతో పాటు మరికొందరు నేతలు వైసీపీని వీడి టీడీపీ కండువా కప్పుకోవడానికి సిద్ధమవుతున్నారు.



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారంఅలంపురం ఆంధ్రజ్యోతి కార్యాలయంలో మువ్వన్నెల జెండాను బ్రాంచ్ మేనేజర్ వి. హరిబాబు ఆవిష్కరించారు. యాడ్ మేనేజర్ గోపాలకృష్ణంరాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. -తాడేపల్లిగూడెం







విద్యాశాఖ శకటానికి మొదటి బహుమతి, డ్వామా- రెండు, వ్యవసాయ శకటానికి మూడో బహుమతి



జాతీయజెండా ఆవిష్కరించిన ఆచార్యులు

మహనీయుల త్యాగాలు ఆదర్శంగా తీసుకోవాలి

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 26: మహనీయుల త్యాగాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.ఆర్.కె.శాస్త్రి అన్నారు. నిట్‌లో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం శాస్త్రి మాట్లాడుతూ, భిన్నత్వంలో ఏకత్వం భారత దేశ గొప్పతనమన్నారు. రిజిస్ట్రార్ పి.దినేష్ శంకర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ప్రజాసామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలన్నారు. డీన్‌లు డాక్టర్ టి.కురుమయ్య, వి.సందీప్, టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన విశ్వవిద్యాలయంలో..



మువ్వన్నెల జెండాకు సెల్యూట్ చేస్తున్న వీసీ

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 26: వెంకట్రామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి డాక్టర్ టి. జానకిరామ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన వర్సిటీలో ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు, ఏఎస్ పద్మావతమ్మ, ఎల్.నారంనాయుడు, డి.వెంకటస్వామి పాల్గొన్నారు.

మార్టేరులో వ్యవసాయ పరిశోధనా స్థానంలో..

పెనుమంట్ర, జనవరి 26: మార్టేరులో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ డాక్టర్ ఎం. భరతలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. తొలుత గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

జిల్లా కలెక్టరేట్‌లో ..

ఏలూరుసిటీ, జనవరి 26: ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత మహాత్మాగాంధీ, అంబేడ్కర్‌లకు నివాళులర్పించారు. పోలీస్ గౌరవవందనం స్వీకరించారు. ప్రతి ఒక్కరు దేశ సమగ్రతా, సమైక్యతకు కృషి చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాన్ని గుర్తుచేసుకోవాలన్నారు. డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు, ట్రైనీ కలెక్టర్ టి.శ్రీపూజ, డిఎస్ ఆర్‌ఎస్ఎస్ రాజు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు సత్యనారాయణ, బాబ్జీ, భానుశ్రీ, సెట్‌వెల్ సీఈవో మెహర్రాజ్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి ఆర్. మణి, ఏఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జయహో భారత్..

ఘనంగా గణతంత్ర దినోత్సవం

పెండింగ్ కేసుల పరిష్కారంలో రాష్ట్రంలోనే ఉత్తమం



కోర్టు వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న న్యాయమూర్తి పురుషోత్తమ్ కుమార్, డీఐజీ కార్యాలయం వద్ద ఐజీ అశోక్‌కుమార్

ఏలూరు క్రైం, జనవరి 26 : పెండింగ్ కేసుల పరిష్కారంలో రాష్ట్రంలోనే గుర్తింపు పొందామని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమ్‌కుమార్ అన్నారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కోర్టు వద్ద జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. తొలుత అంబేడ్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ, 1926లో జిల్లా కోర్టు ఏర్పాటు చేశారని, ప్రస్తుతం జిల్లాలో 49 కోర్టులు, ఏలూరు, తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరంలో జిల్లా అదనపు కోర్టులు ఉన్నాయన్నారు. తాను 2022 ఏప్రిల్‌లో బాధ్యతలు స్వీక రించానని, అప్పట్లో 65,538 కేసులు పెండింగ్‌లో ఉండగా, ప్రస్తుతం 28,352 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. లోక్‌అదాలత్‌లో 25,610 కేసులు పరిష్కరించామని, రాష్ట్రంలోనే ఉత్తమ జిల్లాగా గుర్తింపబడ్డామన్నారు. న్యాయమూర్తులు, కోర్టు పరిపాలనాధికారి ఎస్. నాగరాజు, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు బి.వి.కృష్ణారెడ్డి, బార్ ప్రతినిధి తిగిరిపల్లి సుబ్బారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, న్యాయమూర్తి పురుషోత్తమకుమార్ కెమెరా చేతబట్టి వేడుకల్లో పాల్గొన్నవారంద రినీ ఫొటోలు తీస్తూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. గౌరవవందనం చేయడానికి వచ్చిన పోలీస్ సిబ్బందిని, న్యాయమూర్తులను, కోర్టు సిబ్బందిని ఫొటోలు తీసి వాటిని వారికి చూపి ఆనందాన్ని పంచుకున్నారు. ఏలూరు రేంజ్ డీఐజీ కార్యాలయం వద్ద ఐజీ జి.వి.జి. అశోక్‌కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. ప్రజలందరికి గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు.

జడ్పీ కార్యాలయం...

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని జడ్పీ సీఈవో కెఎస్ఎస్ సుబ్బారావు ఆవిష్కరించారు. దేశభక్తిని అలవరచుకోవాలన్నారు. డిప్యూటి సీఈవో ఎస్.నిర్మలాజ్యోతి, జి. శ్రీధర్‌రాజు , ఏఓలు పి.వి.వి. ప్రకాష్, సిహెచ్. రత్నగిరి, సీతామహాలక్ష్మి, రజనీప్రభ, భవాని, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శకటాలు, స్టాల్స్ ప్రదర్శనలు

● ఏలూరు కలెక్టరేట్: పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాల్స్‌ను కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్, జిల్లా జడ్జి పురుషోత్తంకుమార్, ఎస్పీ డి.మేరీప్రశాంతి, జేసీ బి.లావణ్యవేణి సందర్శించారు. ఆయాశాఖల ద్వారా అమలౌతున్న ప్రగతిని ప్రదర్శించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో శ్రీనిధి కింద 22,300 మంది సభ్యులకు రూ.154.82 కోట్లు రుణాలు అందజేశారు. సేవ్ గర్ల్ పేరిట చేసిన బోర్డ్ పై సంతకాలు చేశారు. ఉద్యాన శాఖ, పశుసంవర్థకశాఖ, డీఆర్‌డీఏ స్టాల్స్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందాయి. విద్యాశాఖ శకటానికి ప్రథమ, డ్వామా శకటానికి ద్వితీయ, వ్యవసాయశాఖ శకటానికి తృతీయ, మత్స్యశాఖ శకటానికి కన్సొలేషన్ బహుమతులు లభించాయి.

అభివృద్ధిని ప్రతిబింబించేలా..

● భీమవరం: పలు శాఖలు తమ ప్రగతిని ప్రతిబింబించేలా పెరేడ్‌లో శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా ఉన్నాయి. డీఆర్‌డీఏ ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రదర్శించారు. వైద్యం, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను ప్రదర్శిస్తూ వైద్య ఆరోగ్య శాఖ, జలజీవన్ మిషన్ , ఇంటింటికీ కుళాయితో గ్రామీణ నీటి సరఫరా, జగనన్న కాలనీలతో హౌసింగ్, ఫైర్, పోలీస్ శాఖలు, మౌలిక వసతుల కల్పన, రీ సర్వే అంశాలతో రెవిన్యూ శాఖ, డిజిటల్ తరగతులు, బైజూస్, నాడు-నేడు కాన్సెప్ట్‌తో విద్యాశాఖలు తమతమ శకటాలను ప్రదర్శించాయి.

ఎస్పీ కార్యాలయం..

● ఏలూరు క్రైం: భారతరాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని ఎస్పీ మేరీ ప్రశాంతి అన్నారు. ఎస్పీ క్యాంపు కార్యాలయం, ఏలూరు అమీనాపేటలోని సురేష్‌చంద్ర ఇంగ్లీషు మీడియం పోలీసు స్కూలు వద్ద జాతీయ జెండా ఎగురవేసి గౌరవవందనం స్వీకరించారు.



క్యాంపు కార్యాలయం వద్ద సెల్యూట్ చేస్తున్న ఎస్పీ

సేవామార్గంతోనే తృప్తి



చెక్ అందజేస్తున్న కావూరు సాంబశివరావు

పెదవేగి, జనవరి 26 : సేవా మార్గమే వ్యక్తిని ఉన్నతంగా తీర్చిదిద్దుతుందని కేంద్ర మాజీ మంత్రి కావూరు సాంబ శివరావు అన్నారు. అంకితభావం, పట్టుదల, తపన ఉంటే సామాన్యుడు తిరుగులేని శక్తిగా ఎదుగుతాడని ఆయన చెప్పారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భోగాపురం జాతీయ రహదారి పక్కనే 2016లో 235 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన భారీ జాతీయ పతాకాన్ని విజయవాడ సమరసత గంగానమ్మ ఆలయ పూజారి పెయ్యల గురవయ్య శుక్రవారం ఎగురవేశారు. కావూరు మాట్లాడుతూ, ధనం ఎంత సంపాదించామనేది ముఖ్యం కాదని, ఎంతమందికి సాయం చేశామన్నదే ప్రధానమన్నారు. ఐదెకరాల ఆసామి జీవితం నుంచి వందల కోట్లు సంపాదించినా తృప్తిలేదని, ఒకరికి చేసిన సాయంలోనే తనకు ఎనలేని తృప్తి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

వైజాగ్ గీతం విశ్వవిద్యాలయం చైర్మన్ భరత్ మాట్లాడు తూ, న్యాయం, స్వేచ్ఛా, సమానత్వం అనేవి వ్యక్తిని ఉన్నత స్థితికి చేర్చుతాయన్నారు. ప్రతి రంగంలోనూ మహిళల సాధికారత కనిపిస్తోందని అన్నారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఆర్ఎస్ఎస్ సహక్షేత్ర ప్రచారక్ భరత్ కుమార్ మాటాడుతూ, రాబోయే రోజుల్లో ప్రపంచ దేశాలు తలదన్నేలా భరతమాతను తలెత్తిచూసే ఎత్తులో మనమంతా నిలబెట్టా లని చెప్పారు. తొలుత భోగాపురం విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అనంతరం భారీ జాతీయ పతాక స్థలం అభివృద్ధికి కావూరు ట్రస్ట్- ఆర్ఎస్ఎస్‌కు రూ.పది కోట్లు, ఎకరం స్థలాన్ని భరత్ కుమార్‌కు సాంబశివరావు అందించారు. పతాక ఏర్పా టు కర్త కావూరు భాస్కర్‌ను సత్కరించారు. వెలగపూడి రామకృష్ణ, రాజేంద్రప్రసాద్, దిమ్మిటి నాగమల్లేశ్వరి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, చలమోలు అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.





ఏలూరు జిల్లాలో రెండు, మూడవ స్థానాల్లో నిలిచిన సాంస్కృతిక ప్రదర్శనలు



పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఆకట్టుకున్న శకటాలు... విద్యాశాఖ.. గ్రామీణాభివృద్ధి



వైద్యఆరోగ్యం.. జగనన్న స్వచ్ఛసంకల్ప..

అమ్మో.. పులి..

» భయబ్రాంతుల్లో సత్తెన్నగూడెం ప్రజలు, రైతులు



పులి పాదముద్రలు

ద్వారకాతిరుమల, జనవరి 26: అమ్మో.. పులి అంటూ సత్తెన్నగూడెంలో ప్రజలు, రైతులు భయబ్రాంతులకు గురౌతున్నారు. స్థానిక ఒక వ్యవసాయక్షేత్రంలో శుక్రవారం ఉదయం పెద్దపులి అడుగు జాడలను గుర్తించిన రైతులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అధికారులకు చెప్పినా ఎవరూ స్పందించలేదని ప్రాణాలు అరచేతిలో ఉంచుకుని తిరుగుతున్నట్లు వాపోతున్నారు. పులి అడుగుజాడలకు సమీపంలోనే ఫెన్సింగ్‌కు పులివెంట్రుకలు చిక్కినట్లు గుర్తించారు. ఇవి ఖచ్చితంగా పెద్దపులికి చెందినవే అంటూ భయపడుతున్నారు.



నల్లజర్లలో పాదముద్రలు గుర్తిస్తున్న అధికారులు

● నల్లజర్ల: అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తోందని, ప్రజలు భయబ్రాంతులకు గురౌతున్నారని ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై అటవీ శాఖ అధికారులు స్పందించారు. డిఆర్‌వో వేణుగోపాల్ సిబ్బందితో పులి ఆచూకీ కోసం అన్వేషణ ప్రారంభించారు. పులి పాదముద్రలు సేకరించారు. పులి వెళ్లిన ప్రదేశాలను పరిశీలించారు. సేకరించిన ప్లగ్ మార్క్స్‌ను ఉన్నతాధికారులకు పంపించామని త్వరలో సీసీ కెమెరా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

● దెందులూరు : పెరుగుగూడెంలో పులి ఉందంటూ కలకలం ప్రారంభమైంది. యలమర్తి యలమర్తి వేణుగోపాల్‌కు చెందిన గేదేల పాక , మొక్క జొన్న తోట లో పులి తిరిగిన గుర్తులు ఉన్నయంటూ అటవిశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు పరిశీలించారు. దీంతో చల్లచింతలపూడి,పంగిడిగూడెం గ్రామస్థులు భయందోళన చెందుతున్నారు.

చిరంజీవికి మాగంటి అభినందనలు



ఏలూరు టూటౌన్, జనవరి 26: కేంద్ర మాజీ మంత్రి, మెగాస్టార్ చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డు ప్రకటించినందుకు ఏలూరు మాజీ ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) చిరంజీవిని కలిసి అభినందనలు తెలిపారు. చిరంజీవితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. బీబీ రాజు పాల్గొన్నారు.

మెగా అభిమానుల సంబరాలు



స్వీట్లు పంచుతున్న అభిమానులు

నరసాపురం టౌన్, జనవరి 26:మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారం ప్రకటించడంపై మెగా అభిమానులు హర్షంవ్యక్తం చేశారు. శుక్రవారం అంబేద్కర్ సెంటర్‌లో బాణసంచా కాల్చారు. మిఠాయిలు పంచిపెట్టి కేక్ కట్ చేశారు. భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మొగల్తూరుకు చెందిన అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభిమానుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కోపల్లి శ్రీనువాస్, పులపర్తి సుబ్బారావు, గుగ్గిలపు బుజ్జీ, చెన్నంశెట్టి నాగు, దివి సత్యన్, ప్రభాకర్, పోలిశెట్టి సాంబ, సత్తిబాబు, పిల్లా శ్రీహరి, ములస్వామి, కర్నేని లక్ష్మినారాయణ, అడ్డాల బాబి పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలు నిరాకరిస్తే ఫిర్యాదు చేయండి

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 26 : జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ వైద్యసేవలు యధాతథంగా కొనసాగుతున్నాయని, ఎక్కడా వైద్యచికిత్సలు నిలిపివేయలేదని ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజీవ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రోగులు నేరుగా 104, 108 సేవలను ఉపయోగించుకుని ఆరోగ్యశ్రీ సేవలు పొందవచ్చునన్నారు. ఏ ఆస్పత్రిలోనైనా వైద్యసేవలు నిరాకరిస్తే తమకు ఫిర్యాదు చేయాలని కోరారు.

పారిజాతగిరిలో అధ్యయనోత్సవాలు ప్రారంభం

జంగారెడ్డిగూడెం, జనవరి 26 : గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న దివ్య ప్రబంధ అధ్యయనోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. నమ్మాళ్వార్ అనుగ్రహించిన తిరువాయి మొజి దివ్య ప్రబంధం సేవా కాలమును మూడు రోజులు పాటు ప్రధాన అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు పర్యవేక్షణలో కోరుకొండ నుంచి విచ్చేసిన మార్గపురి రంగాచార్యులు నిర్వహిస్తారని, మూడవ రోజు ఆదివారం నిర్వహించే నమ్మాళ్వార్ మోక్షోత్సవంతో పూర్తి అవుతాయని కార్యనిర్వహణ అధికారి మాణికల రాంబాబు తెలిపారు.

మద్ది చెట్టులో వినాయకుని రూపం



మొగల్తూరు, జనవరి 26: మరిడిమహాలక్ష్మమ్మ ఆలయంవద్ద మద్దిచెట్టులో వినాయకరూపం కనబడింది. మద్ది చెట్టు కింది భాగంలో వినాయకుని రూపంలో వేర్లు వచ్చాయి. భక్తులు వినాయకుడు చెట్టులో వెలిశాడని పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించారు.

ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ల బదిలీ

ఏలూరు క్రైం, జనవరి 26 : కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఐఎంఎల్ డిపోలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ టి.గోపాల్‌రెడ్డిని ఏలూరు విజిలెన్స్ విభాగానికి, అక్కడే పని చేస్తున్న ఇన్‌స్పెక్టర్ ఆర్‌సిహెచ్ చిట్టిబాబును ఏలూరులోని ఐఎంఎల్ డిపోకు , ఏలూరు విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ ఆర్.వి. రామశివను ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి డిపోకు, ఏలూరు విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న జె.శ్రీనివాస్‌ను డిస్టర్లీ విభాగానికి, ఏలూరు ఐఎంఎల్ డిపోలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ డి శ్రీనివాస్‌ను సామర్లకోట ఐఎంఎల్ డిపోకు, ఏలూరు ఐఎంఎల్ డిపోలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ ఎం.వి. రమేష్‌ను నిడమానూరు ఐఎంఎల్ డిపోకు, కోనవరం విడిహెచ్ ఆగ్రోవెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎం. సూర్య ప్రకాశరావును ఏలూరు విజిలెన్స్ విభాగానికి , ఎన్టీఆర్ జిల్లా గండేపల్లిలోని సెంటిని బయో ప్రొడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఓ మాధవిని ఏలూరు ఏపీఎస్‌బీసీఎల్ డిపోకు బదిలీ చేశారు.

క్రైం కార్నర్

పురుగుమందు తాగిన వ్యక్తి మృతి

యలమంచిలి, జనవరి 26: పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాలివి. కలగంపూడికి చెందిన వాస్తవాయ సోమరాజు(62) మద్యానికి బానిసయ్యాడు. ఆరోగ్యం క్షీణించడంతో ఈనెల 24న పురుగుమందు తాగి ఆత్మహత్యాత్నంకు పాల్పడడంతో కుటుంబసభ్యులు అతడిని భీమవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. మృతుడి కుమారుడు ఆంజనేయరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కె.శివన్నారాయణ తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

డ్రైవర్ నిర్లక్ష్యం.. స్కూల్ బస్సుకు ప్రమాదం



పాలకొల్లు రూరల్, జనవరి 26: భీమవరం బైపాస్ రోడ్డులో శుక్రవారం ఉదయం ఓస్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా రహదారి పక్కనే ఉన్న పబ్లిసిటీ హోర్డింగ్ బోర్డును ఢీ కొట్టడంతో బస్సు ముందు అద్దాలి పగిలిపోయాయి. విద్యార్థులు హాహాకారాలు పెట్టడంతో స్థానికులు విద్యార్థులను బయటకు తీశారు. బస్సులో 36 మంది సురక్షితంగా ఉన్నారు. పట్టణ ఎస్ఐ బి.శ్రీనివాసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగం కారణంగా ప్రమాదం జరిగిందని చెప్పారు.

ఉభయ గోదావరి జిల్లా టెలిఫోన్ అడ్వయిజరీ కమిటీ సభ్యునిగా పృథ్వీరాజ్



నియామకపత్రాన్ని అందుకుంటున్న పృథ్వీరాజ్

పెంటపాడు, జనవరి 26: ఉభయగోదావరి జిల్లా టెలిఫోన్ అడ్వయిజరీ (బీఎస్ఎన్ఎల్) కమిటీ సభ్యునిగా రావిపాడుకు చెందిన బీజేపీ నేత పెదపోలు పృథ్వీరాజ్‌ను నియమించారు. ఈమేరకు కేంద్ర టెలికం మంత్రిత్వ శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాసవర్మ నియామకపత్రాన్ని శుక్రవారం ఆయనకు అందజేశారు. తనకు సహకరించిన పాకా సత్యనారాయణ, ఆకుల లీలాకృష్ణ తదితరులకు పృథ్వీరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్యవైశ్య వివాహ కమిటీ రాష్ట్ర చైర్మన్‌గా సర్వేశ్వరరావు



నరసాపురం, జనవరి 26: ఆర్యవైశ్య వివాహ కమిటీ రాష్ట్ర చైర్మన్‌గా నరసాపురం పట్టణానికి చెందిన సమయమంతుల సర్వేశ్వరరావు నియమితు లయ్యారు. గుంటూరులో శుక్రవారం రాష్ట్ర కమిటీ ఎన్నికలు జరిగాయి. నిమాయకపత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రమసత్యనారాయణ, మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ అందజేశారు.

రహదారి మార్గంలేక ఆదివాసీ మహిళ ప్రసవవేదన



గర్భిణిని డోలీలో మోసుకొస్తున్న ఆదివాసీ యువకులు

కుక్కునూరు, జనవరి 26 : జిన్నెలగూడెం గ్రామానికి చెందిన ఓ ఆదివాసీ మహిళ ప్రసవం కోసం తీవ్ర అవస్థలు పడింది. డోలీలో ఆసుపత్రికి తరలించారు. మారుమూల అటవీ ప్రాంతం కావడంతో రహదారి సౌకర్యం లేదు. కేవలం నడక మార్గమే శరణ్యం. కూరం కోసి గర్భిణి. కాగా శుక్రవారం పురిటినొప్పులు వచ్చాయి. దీంతో ఆమె బంధువులు డోలీ కట్టి అందులో మహిళను కూర్చోబెట్టి నాలుగు కిలోమీటర్లు అటవీ మార్గం నుంచి వచ్చి సమీప రెడ్డిగూడెం గ్రామానికి తీసుకువచ్చారు. అక్కడ నుంచి ఆశ వర్కర్, సచివాలయ సిబ్బంది 108 అందుబాటులో లేకపోవడంతో టాటా మ్యాజిక్ వాహనం ఏర్పాటు చేసి కుక్కునూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డాక్టర్ రమేష్ వైద్యం అందించగా ఆమె ప్రసవించింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నట్టు డాక్టర్ రమేష్ తెలిపారు. ఇది ఇలా ఉండగా మారుమూల అటవీ ప్రాంతానికి రహదారి మార్గం ఏర్పాటు చేయాలని, స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అయినప్పటికీ ఆదివాసీల అవస్థలు తీరడం లేదని సీపీఐ మండల కార్యదర్శి ఎం.వెంకటాచారి ఆరోపించారు.

ప్రశంసా పత్రాలు









కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదగా ప్రశంసాపత్రం అందుకుంటున్న ఆకివీడు నగర పంచాయతీ కమిషనర్ కృష్ణమోహన్.. ఉత్తమ సేవా పురస్కారం అందుకుంటున్న అత్తిలి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్.. ప్రశంసా పత్రం అందుకుంటున్న పెనుగొండ ఎంపీడీవో శ్రీనివాస దొర.. అవార్డు అందుకుంటున్న మానవత శాంతి ర్యాలీ అధ్యక్షుడు గమిని రాంబాబు.. జిల్లా రిజిస్ట్రార్ కార్యాయంలో సీనియర్ అసిస్టెంట్ టీజేటీ జగన్మోహన్‌రావుకు ప్రశంసా పత్రం అందజేత.. ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న యలమంచిలి కార్యదర్శి పాలా శ్రీనివాస్.. నరసాపురంలో ఏవో దేవికి జ్ఞాపిక అందిస్తున్న ఏడీఈఅ అనిల్ కుమారి..

వాడవాడలా గణతంత్ర వేడుకలు

విద్యా సంస్థలు.. పార్టీ కార్యాలయాలు.. ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాల ఆవిష్కరణ



తణుకులో సీనియర్ సిటిజన్స్ గణతంత్ర వేడుకలు



భీమవరంలో జాతీయ జెండా ఆవిష్కరించిన టీడీపీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి..



జెండాకు వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శివ..

నరసాపురం టౌన్/ఆకివీడు/గణపవరం/ఆచంట/భీమవరం అర్బన్ /పోడూరు/పాలకొల్లు రూరల్/పాలకొల్లు టౌన్/యలమంచిలి /పెనుగొండ/వీరవాసరం/ఉండి/పెంటపాడు/తణుకు/తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 26: ఎందరో నాయకుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది...నేడు మనం స్వేచ్ఛావాయువుల్ని పీల్చుకొని సుఖసంతోషాలతో జీవిస్తున్నామంటే వారి త్యాగాల ఫలమేనని పలువురు అధికారులు, రాజకీయ నాయకులు అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ, స్కూళ్లు, కాలేజీల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఆర్డీవో అంబరీష్ దేశనాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్టీసీ డిపోలో డీఎం రెడ్డి, రైల్వే స్టేషన్‌లో ఎస్ఎం దివాకర్, ఏటిగట్టులశాఖలో ఏఈ సుబ్బారావు, మండల పరిషత్‌లో ఎంపీడీవో రమణరావు, మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వరావు, అంధుల పాఠశాలలో డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్డీవో అంబరీష్, రుస్తుంబాదా లేసు ట్రేడింగ్ సెంటర్‌లో కలవకొలను తులసీ జెండాలు ఎగుర వేశారు. టేలర్‌పేటలో సాయిబాబా ఆలయం వద్ద టీడీపీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు, కొవ్వలి నాయుడు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటు జనసేన కార్యాలయం వద్ద కన్వీనర్ బొమ్మిడి నాయకర్ జెండాను ఆవిష్కరించారు. వ్యవసాయశాఖ కార్యాలయంలో యలమంచిలి రైతులకు సేవలందించిన దేవికి బెస్ట్ ఏవోగా ఏడీఈ డాక్టర్ అనిల్‌కుమారి జ్ఞాపికను అందించారు.

- ఆకివీడులో తహసీల్దార్ ఎస్వీ విజయలక్ష్మి, ఎంపీడీవో కందుల వాణి, ఎస్ఐ బత్తుల నాగబాబు జాతీయజెండా ఆవిష్కరణలు చేశారు.
- గణపవరంలో తహసీల్దార్ పమ్మి లక్ష్మి, ఎంపీడీవో జ్యోతిర్మయి, వ్యవసాయ శాఖ ఏవో వైవీఎస్ ప్రసాద్ వారి కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. పిప్పర పీహెచ్‌సీలో వైద్యాధికారి కె.ప్రియాంక, గ్రంథాలయంలో మాజీ మంత్రి ఇందుకూరి రామకృష్ణంరాజు జాతీయ పతకాలు ఎగురవేసి మిఠాయిలు పంచారు.
- ఆచంటలో తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో నరసింహ వర ప్రసాద్, ఎస్ఐ ఎం. రాజ్ కుమార్ జాతీయ జెండాలు ఎగుర వేశారు. ఎంపీపీ దిగుమర్తి సూర్య కుమారి, వైస్ ఎంపీపీ తాళం శ్రీనివాస్, సర్పంచ్‌లు కోట సరోజిని, సుంకర సీతారాం, గణేషుల శేషవాణి, అల్లం పద్మావతి వారి కార్యాలయాల వద్ద జెండాలు ఎగుర వేశారు.
- భారతదేశ 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని భీమవరం టీడీపీ కార్యాయలంలో వద్ద శుక్రవారం జెండాను జిల్లా టీడీపీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆవిష్కరించారు. అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో ఏఎస్ఆర్ సేవా సమితి అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు జాతీయ జెండాను ఎగుర వేశారు.
- కవిటం పరకాల ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం రిపబ్లిక్ డే నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ పోడూరి కృష్ణమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఉచిత హోమియో ఆసుపత్రి ద్వారా 200మందికి వ్యాదినిరోధక శక్తిని పెంచే హోమియో మందులను పంపిణీ చేశారు. ట్రస్ట్ చెర్మన్ పరకాల సూర్యమోహన్‌రావు, కార్యదర్శి పరకాల రమేష్, ఎస్‌బీఐ మేనేజర్ సతీష్ పాలొన్నారు.
- లంకలకోడేరు పీహెచ్‌సీలో డాక్టర్ అడ్డాల ప్రతాప్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని ఆయన సత్కరించారు. ఉల్లంపర్రు ఆధిత్య స్కూల్‌లో విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్వీ.రాఘవరెడ్డి ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎన్.అయ్యప్పరాజు పాల్గొన్నారు.
- పాలకొల్లు అంజలి మానసిక వికలాంగుల స్కూల్‌లో ప్రిన్సిపాల్ డి.ప్రసాదు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బీజేపీ కార్యాలయంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు జక్కంపూడి కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- యలమంచిలి పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ కె.శివన్నారాయణ, మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు యం.సునీల్‌కుమార్, మండల పరిషత్తు కార్యాలయం వద్ద ఎంపీడీవో సీహెచ్.త్రిశూలపాణి జాతీయ జెండాలను ఎగురవేశారు.
- పెనుగొండలలో తహసీల్దార్ గురుమూర్తి రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస దొర జాతీయ జెండాలు ఎగుర వేశారు.
- వీరవాసరంలో తహసీల్దార్ ఎం.సుందరరాజు , ఎంపీడీవో పద్మ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. వీరవాసరం బస్టాండ్ సెంటర్‌లో బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు కోడి నర్సింహం జెండా ఎగుర వేశారు.
- ప్రతీ ఒక్కరు జాతీయభావంతో కలిసికట్టుగా ముందుకుసాగాలని మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు అన్నారు. శుక్రవారం తన కార్యలయంలో వేడుకలను నిర్వహించారు. చిన్నారులు జాతీయగీతాలను ఆలపించారు. జాతీయ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో పాలకోడేరు మండల టీడీపీ అధ్యక్షుడు దెందుకూరి ఠాగూర్‌కోటేశ్వరరాజు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ సాగిరాజు సాంబ శివరాజు పాల్గొన్నారు.
- పెంటపాడులో ఎంపీపీ దాసరి హైమవతి, తహసీల్దార్ గంధం వెంకటశేషగిరి జెండా వందనం చేశారు. అలంపురం టీబీఆర్ సైనిక్ స్కూల్లో విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ కృష్ణారావు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. జడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి, కరస్పాండెంట్ పద్మావతి, డైరెక్టర్ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.
- తణుకు టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. టీడీపీ నాయకులు కలగర వెంకట కృష్ణ, గుబ్బల శ్రీనివాసు, నందూరి రామానుజం, కేఎస్ ప్రసాద్, తమరాపు రమణమ్మ, తాతపూడి మారుతీరావు, ఒమ్మి రాంబాబు, సప్పా రాజు, బట్టవల్లి నాగరాజు పాల్గొన్నారు. మాంటిస్సోరి స్కూలులో డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు, ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాలలో కార్యదర్శి చిట్టూరి సత్య ఉషారాణి, భాష్యం స్కూలులో ప్రిన్సిపాల్ శ్రీమన్నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లాలోని మానవత స్వచ్చంద సేవా సంస్థ సేవలకు గాను శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా మానవత శాంతి ర్యాలీ జిల్లా అధ్యక్షుడు గమిని రాంబాబు సేవా అవార్డు అందుకున్నారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు ఎ. కరుణాకర్ చౌదరి జాతీయ జెండా ఆవిష్కరించారు. సంఘ కార్యదర్శి కేవీ సత్యనారాయణ, నల్లజర్ల వెంకటేశ్వరరావు, శిరిగినీడి రామకృష్ణారావు, ఎస్.చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



తణుకులో 300 అడుగుల జాతీయ జెండాతో ఆదిత్య విద్యార్థుల ప్రదర్శన



నరసాపురంలో జెండా ఎగుర వేసిన ఆర్డీవో అంబరీష్



అలంపురం టీబీఆర్ స్కూల్‌లో గణతంత్ర వేడుకలు



తాడేపల్లిగూడెంలో జెండా ఆవిష్కరించిన వలవల బాబ్జి

- తాడేపల్లిగూడెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి జాతీయ జెండాను ఆవిష్కరించారు. గొర్రెల శ్రీధర్, పట్నాల రాంపండు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బొలిశెట్టి రాజేష్, వర్తనపల్లి కాశీ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అమ్మవారికి పౌర్ణమి పూజలు



అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు

భీమవరం టౌన్, జనవరి 26 : భీమవరం మెంటేవారి తోటలో శ్రీ విజయ కనకదుర్గా దేవి బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో పుష్య మాస పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, ముత్తయిదువులచే సామూహిక కుంకుమార్చన, దుర్గా హోమం నిర్వహించారు. అమ్మవారికి తోటకూర కట్టలతో అలంకరణ చేశారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం



శ్రీవారి రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

ఉండి, జనవరి 26: శ్రీరాధా మదనమోహనస్వామి మందిరంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిపారు. శుక్రవారం స్వామివారి రథోత్సవం ఘనంగా జరిపారు. ప్రత్యేక అభిషేకాలు జరిపారు. రాత్రి స్వామివారి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

వివేకానందపై అవగాహన ఉండాలి



బోధనలు చేస్తున్న స్వామీజీలు

కాళ్ళజనవరి 26 : శ్రీరామృష్ణ సేవాసమితి (కాళ్లకూరు) శ్రీవివేకానంద సేవాసమితి (పెదఅమిరం)ఆధ్వర్యంలో రామకృష్ణ వివేకానంద భావప్రచార పరిషత్ నాల్గవ భక్తి సమ్మేళనం శుక్రవారం ప్రాతాళమెరక ఆశ్రమ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థుల తో సదస్సు నిర్వహించారు. రామ్మృష్ణ మఠం స్వామిజీలు ప్రసంగించారు. రామకృష్ణ పరమహంస, వివేకానంద గురించి ప్రతి భారతీయుడు తెలుసుకోవాలన్నారు. స్వామీజీ అనుపమానందజీ మహరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని వేగిరాజు శివవర్మ, వివేకానంద సేవాసమితి సోమరాజు, కాళ్లకూరు శ్రీరామకృష్ణ సేవా సమితిలు పర్యవేక్షించాయి.

పేదలకు నిత్యావసరాలు పంపిణీ

భీమవరం అర్బన్, జనవరి 26: తాడేరు రోడ్‌లోని ఇందిరమ్మ కాలనీలోని నిరుపేదలకు నిత్యావసరాలను మానవత సంస్థ మండల అధ్యక్షులు బుద్దరాజు వెంకటపతి రాజు, అల్లుశ్రీనివాస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి నరసింహమూర్తి, సన్నిధి నాగభూషణం, ఇందుకూరి శివాజీ, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

యలమంచిలి, జనవరి 26: పాలకొల్లు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు అభిమానులు సమకూర్చిన చీరలను కంచుస్తంభంపాలెం గ్రామంలో మహిళలకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన టీడీపీ మండల అధ్యక్షుడు మామిడిశెట్టి పెద్దిరాజు, తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోణం వెంకటనర్శింహరావు(నాని)లు మహిళలకు చీరలు అందించి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఓటర్ల జాబితాలో అవకతవకలు

ఆకివీడు, జనవరి 26: అధికారుల ఓటరు జాబితాలో తప్పులు దొర్లుతూనే ఉన్నాయి. ముసాయిదా జాబితాలో ఉన్న అనేక తప్పులు తుది జాబితాలో కనిపిస్తున్నాయి. చనిపోయిన వారు ఓటర్లుగా ఉండడం, వేరు వేరుచోట్ల రెండు ఓట్లు ఉండడం, బతికున్నవారిని తొలగించడం వంటి తప్పులు కుప్పలుగా వెలుగు చూస్తున్నాయి. దీనిలో భాగంగా నాల్గోవ వార్డులో చనిపోయినా తోట సతీష్ ఓటును 127వ బూత్ నుంచి తొలగించలేదు. జడ్డు నందిని దుర్గ ఓటు రెండుచోట్ల నమోదైంది.

మూఢనమ్మకాలు విడనాడాలి

గణపవరం, జనవరి 26: జాతర్ల పేరుతో జంతుబలులు సమంజసం కాదంటూ జల్లికొమ్మరలో శుక్రవారం లలిత పిరమిడ్ ధ్యానకేంద్రం సభ్యులు శాఖాహార ర్యాలీ నిర్వహించారు. ఓబులమ్మ జాతరలో ఆదివారం జంతుబలులు ఇవ్వరాదని, మూఢనమ్మకాలను విడనాడాలని అవగాహన కల్పించారు. శాఖాహారమే భుజించాలని విజ్ఞప్తి చేశారు. ధ్యాన కేంద్రం నిర్వహకులు పేరుమాళ్ళ మురళీకృష్ణ, ఉరదాల శ్రీహరి, శివాజీ, వర్మ, రామారావు, సుబ్బరాజు, గోవింద్ నాయకత్వం వహించారు.

చిరంజీవికి పద్మ విభూషణ్ పట్ల హర్షం



నరసాపురం, జనవరి 26: కేంద్రం ప్రకటించిన పురస్కారాల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ కేంద్ర మంత్రి, మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ లభించడం తెలుగువారికి గర్వకారణమని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ వీరిద్దరికి పురస్కారాలు లభించడం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికి ఎంతో గర్వంగా ఉందన్నారు. నరసాపురం ప్రాంతానికి చెందిన మెగాస్టార్‌కు ఈ అవార్డు లభించడం తనకు ఆనందాన్ని కలిగించిందన్నారు.

ప్రతిభావంతులకు నగదు బహుమతులు



భీమవరం రూరల్, జనవరి 26: వెంప గ్రామంలో శుక్రవారం గొట్టుముక్కల సుబ్బరాజు మెమోరియల్ ట్రస్టు ఆధ్వ ర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు సుమారు రూ.5 లక్షల నగదును బహుమతులుగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమవరం హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ గాదిరాజు గోపాలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంప గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రికి అతి ఖరీదైన 20 సెంట్లు పైగానే భూమిని విరాళం ఇచ్చిన ఈ ట్రస్టుకు తన వంతు సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల సుబ్బరాజు కుటుంబ సభ్యులు గొట్టుముక్కల వెంకట సత్య సూర్య విజయ సోమరాజు, గొట్టుముక్కల భీమరాజు, వీరభద్ర రాజు, విజయబాబు, కనుమూరి గోపాల రాజు, ఉద్దరాజు కాశీ విశ్వనాథరాజు, కలిదిండి గోపాలకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

సాంబశివరావు దంపతులకు సత్కారం



ఆకివీడు, జనవరి 26: ఆదిత్య విద్యా సంస్థల అధినేత, ధ్యానరత్న ఉండ్రమట్ల సాంబశివరావు డాక్టరేట్ అందుకున్న సందర్భంగా శుక్రవారం అతని నివాసానికి టీడీపీ శ్రేణులు వెళ్ళి దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల-పట్టణ అధ్యక్ష-కార్యదర్శులు మోటుపల్లి రామవర ప్రసాద్, బొల్లా వెంకట్రావు, నౌకట్ల రామారావు, గంధం ఉమా, మాజీ సర్పంచ్ గొంట్లా గణపతి,కౌన్సిలర్లు బొల్లా వీరశ్వేత, బత్తుల శ్యామల, ఆరీఫ్, అడపా అబ్బులు, బత్తుల రవి, అజ్మల్, జన్ను గో పి,కిమిడి నాగరాజు,శేషుబాబు,మోపిదేవి శ్రీను,నరశింహరావు తదితరులు ఉన్నారు.

ఆర్డీవో హామీతో ఆందోళన విరమణ

పెనుమంట్ర, జనవరి 26 : ఆలమూరు గ్రామంలో దళితులకు శ్మశాన వాటిక కేటాయించాలని కోరుతూ రెండు రోజులుగా పోరాటం చేస్తున్నారు. శుక్రవారం జాతీయ రహదారిపై బైఠాయించి అర్ధనగ్న ప్రదర్శనతో రాస్తారోకో చేశారు. కిలోమీటర్లు మేర ట్రాఫిక్ నిలచిపోవటంతో నరసాపురం సబ్ కలెక్టర్ ధర్నా శిబిరం వద్దకు చేరుకొని చర్చలు జరిపారు. అనంతరం దళితులకు శ్మశాన వాటిక కేటాయిస్తామని రాత పూర్వక హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు బత్తుల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆచంట, జనవరి 26: విద్యుత్ మరమ్మతులు కారణంగా ఆచంట, ఆచంట వేమవరం, కొడమంచిలి, కోడేరు, పెదమల్లం, వల్లూరు, భీమలాపురం, కరుగోరుమిల్లి, అయోధ్యలంక, పోడూరు మండలంలోని వద్దిపర్రు గ్రామాల్లో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపి వేస్తున్నట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సురేష్ కుమార్ తెలిపారు.





కేపీ పాలెంలో మాట్లాడుతున్న జనసేన ఇన్‌చార్జి నాయకర్.. చిత్రంలో పొత్తూరి, రామ్మోహన్ నాయుడు.. వేల్పూరులో ఐక్యత చాటుతున్న మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి, బీసీ నాయకులు.. కోపల్లెలో టీడీపీలో చేరిన వారికి కండువాలు కప్పిన ఎమ్మెల్యే మంతెన రామరాజు

జగన్‌కు ఓటమి భయం: తోట

భీమవరం అర్బన్, జనవరి 26: రాష్ట్రంలో ప్రజా ఆగ్రహానికి గురైన ముఖ్యమంత్రి జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించారు. నవరత్నాల పేరుతో ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఇప్పుడు సార్వత్రిక ఎన్నికలలో ఓడిపోయినా తనకు భయలేదని తిరుపతిలో జరిగిన సభలో మాట్లాడారన్నారు. రానున్నది టీడీపీ జనసేన పాలనే అనితెలిపారు. పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యం రాజు, గూడురి సుబ్బారావు, అంగన్వాడీ ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ, రాష్ట్ర కార్యదర్శులు కోళ్ళ నాగేశ్వరరావు, వేండ్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆచంట: ఆచంట శివారు కోనపోతుగుంటలో బీసీ కమ్యూనిటీ హాలు వద్ద జయహో బీసీ సదస్సు నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షుడు తాళం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పితాని తనయుడు వెంకట్ మాట్లాడుతూ ఆచంట నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందింటే అది పితాని హయాంలోనే జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన ప్రభుత్వం వస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోబీసీలు అందరూ ఏకమై పితానిని భారి మెజార్టీతో గెలిపించాలన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కేతా మీరయ్య, గుబ్బలమాధ వరావు, గెద్దాడ సన్యాసిరావు, జక్కంశెట్టి సత్యనారాయణ, గుడాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెనుమంట్ర: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని పారద్రోలేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. బట్లమగుటూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలను కలిసి తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పితాని మాట్లాడారు. వైసీపీ నాయకుల్లో నిరాశ నిస్పృహలు నెలకొన్నాయని అన్నారు. జగన్ రెడ్డి అరాచక పాలనను అంతమొందించాలని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి, మండల కార్యదర్శి గూడూరి మురళీమోహన్, తెలుగు యువత మండల అధ్యక్షుడు తమనంపూడి శ్రీరామ దుర్గారెడ్డి పాల్గొన్నారు. బ్రాహ్మణ చెరువులో తెలుగుదేశం పార్టీలోకి 56 మంది వైసీపీ మహిళలు చేరినట్లు ప్రకటించారు.

యలమంచిలి: జగన్ మాటలు నమ్మి మోసపోయామని దళితవర్గాల ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారనిటీడీపీ, జనసేన నాయకులు అన్నారు. మండలంలోని లక్ష్మీపాలెం, మట్లపాలెం, గంగడపాలెం గ్రామాల్లోని దళితవాడల్లో నాయకులు దగా పడిన దళితజాతి కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. టిడిపి, జనసేన నాయకులు ఇంటింటికీ వెళ్లి జగన్ ప్రభుత్వం రద్దుచేసిన సంక్షేమ పథకాలు, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల నిర్వీర్యం అంశాలను వివరించి కరపత్రాలు అందజేశారు.

మొగల్తూరు: కెపిపాలెంలో జయహో బీసీ సదస్సులో జనసేన, టీడీపీ నాయకులు పాల్గొని మాట్లాడారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొమ్మిడి నాయకర్, టీడీపీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు, సీనియర్ నాయకులు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలా దోచుకున్న జగన్ పాలనకు చరమగీతం పాడాలని హితవు పలికారు. ఏబీఎన్ టీవీ 5 చానల్స్ ప్రసారాలు చూడకుండా ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర నాయకులు కొప్పాడ రవీంద్రనాద్ ఠాగూర్ ఆరోపించారు. బీసీ జయహో సదస్సులో ఆయన ఈ విమర్శలు చేశారు. ఈసదస్సుకు మండల టీడీపీ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు అధ్యక్షత వహించారు.

తణుకు: జగన్ రెడ్డి ప్రజల తిరుగుబాటును ఊహించారని మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రెండు నెలలాగితే రాష్ట్ర ప్రజలే జగన్ రెడ్డిని తరిమి కొడతారన్నారు. వైసీపీకి నూకలు చెల్లాయని అన్నారు. నాయకులు గుబ్బల శ్రీనివాసు, అబ్బదాసరి లాజర్, చదలవాడ నాని, నల్ల భాస్కరరావు, గండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

- వేల్పూరులో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు.జగన్ అధికారంలోకి వచ్చాక బీసీలకు 30 పథకాల రద్దు చేశాడని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 34 నుంచి 24 శాతానికి జగన్ తగ్గించాడన్నారు. మండల అధ్యక్షుడు పితాని మోహన్‌రావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్, సర్పంచ్ కృష్ణవేణి, గోపాలరావు, పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం అర్బన్: దోచుకుని దాచుకోవడమే వైసీపీ ధ్యేయమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి విమర్శించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు.

టీడీపీలో చేరిక

కాళ్ళ, జనవరి 26: కోపల్లె గ్రామంలో ఇంటింటికి టీడీపీ, బాబుతో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మంతెన రామరాజు నిర్వహించారు. దీనిలో బాగంగా పలువురు సీనియర్ వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. కోపల్లె వైసీపీ అధ్యక్షుడు దంతులూరి శ్రీనివాసరాజు, ఉండి ఏఎంసీ డైరెక్టర్ బుంగా ఆదాం రాజీనామ చేసి టీడీపీలో జాయిన్ అయ్యారు. వీరితో పాటు సీనియర్ నాయకుడు కొవ్వూరి శ్రీనివాసరాజు, కాపా రాజశేఖర్ తమ అనుచరులతో చేరారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు జీవీ నాగేశ్వరరావు, సర్పంచ్ బూడి నాగమణి, ఉప సర్పంచ్ బూడి పర్రాలు, గ్రామధ్యక్షుడు దంతులూరి ప్రతాపరాజు పాల్గొన్నారు.

భీమవరం అసిస్టెంట్ కమిషనర్‌గా శ్రీదేవి

భీమవరం టౌన్, జనవరి 26 :సాధారణ ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న బదిలీల్లో భాగంగా కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్‌లో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎ.శ్రీదేవిని భీమవరం మునిసిపాలిటీకి అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ చేశారు. తాడేపల్లిగూడెం మునిసిపాలిటీలో మేనేజర్‌గా పనిచేస్తున్న ఎం.విద్యకుమారిని ఏలూరు మునిసిపల్ కార్పొరేషన్‌లో సెక్రటరీగా బదిలీ చేశారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి జారీ చేసిన బదిలీల జాబితాలో చోటు చేసుకున్నాయి.

పోలీసుల బదిలీ

ఆకివీడు, జనవరి 26: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎక్సైజ్ అధికారులను బదిలీ చేశారు. ఆకివీడులో సీఐగా పనిచేసిన డి.రామారావును తూర్పుగోదావరి జి ల్లా ముమ్మిడివరం బదిలీ చేయగా, కృష్ణాజిల్లా కంచికచర్ల నుంచి కె.కాత్యాయినీ ఆకివీడు బదిలీ చేశారు. అదే విధంగా ఆకివీడులో ఎస్ఐగా పనిచేసిన కరుణప్రియను గుడివాడ బదిలీ చేయగా, ఉయ్యూరు నుంచి వై.యుగంధరరావును ఆకివీడు బదిలీ చేశారు.

సూపర్‌వైజర్ శ్రీదేవికి ప్రశంసాపత్రం

అత్తిలి, జనవరి 26 : తణుకు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని తిరుపతిపురం సెక్టార్ సూపర్ వైజర్‌గా పనిచేస్తున్న ఎం. శ్రీదేవి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి చేతులు మీదుగా ఉత్తమ సూపర్‌వైజర్‌గా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

ఉత్తమ కౌన్సిలర్‌గా బాబూరావు

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 26: ఏరియా ఆసుపత్రిలో జరిగిన గణతంత్ర వేడుకల్లో హెచ్ఐవీ విభాగంలో ఉత్తమ సేవలు అందించిన ఐసీడీసీ కౌన్సిలర్ వై. బాబూరావుకు డీసీహెచ్ సూర్యనారాయణ అవార్డు అందించారు.

ఎంఈవో 2 జ్యోతికి అవార్డు

ఎంఈవో 2 పీఎంకే జ్యోతి ఉత్తమ ఎంఈవోగా కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఆమెను ఎంపీడీవో విశ్వనాథ్, ఎంఈవో-1 హనుమ అభినందించారు.

పాల దిగుబడి పెంపే లక్ష్యం

పెంటపాడు, జనవరి 26: పాల దిగుబడి పెంచి రైతులకు అదనపు ఆదాయాన్ని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ పసల కనక సుందర రావు అన్నారు. శుక్రవారం పెంటపాడు కార్యాలయంలో ఐవీఎఫ్ఈటీ టెక్నాలజీ బ్రోచర్లను ఆవిష్కరించారు. తొలుత జాతీయ జెండాను ఆవిష్కరించారు. సంస్థ ఈవో జీ.జే సురత్నం, మాజీ సర్పంచ్ పసల చంటి, జేవీవో రామకృష్ణ, రవి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.